www.prajasakti.com

ప్రజాశక్తి

మంగళవారం 9 మే 2023

5

తూర్పుగోదావరి



జిల్లాకు ప్రతిష్టాత్మకమైన రెడ్‌క్రాస్ అవార్డ్

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్

తూర్పు గోదావరి జిల్లా రెడ్ క్రాస్ శాఖకు ప్రతిష్మాత్మక రెడ్ క్రాస్ అవార్డ్ వచ్చిందని జిల్లా రెడ్ క్రాస్ సొసైటీ అధ్యక్షురాలు, జిల్లా కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పేర్కొన్నారు. సోమవారం విజయవాడ రాజ్ భవన్ దర్బార్ హాల్లో నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమంలో గవర్నర్ అవార్డ్ ప్రదానం చేశారు. ఎపి రాష్ట్ర రెడ్‌క్రాస్ సొసైటీ చైర్మన్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ మాట్లాడుతూ, 'ఒక చెట్టును నాటండి- గ్రహాన్ని రక్షించండి' అనే థీమ్‌తో భారీ చెట్ల పెంపకం ప్రచారం 'దానం చేయండి" అనే థీమ్‌తో రక్తదాన ప్రచారం వంటి కార్యక్రమాలు రెడ్ క్రాస్ ఆధ్వర్యంలో చేపట్టడం అభినందనీయం అన్నారు.

ఉపాధ్యాయుల సెలవులకు మంగళం..

- వేసవిలోనూ టీచర్లకు పర్యవేక్షణ
- 'వుయ్ లవ్ రీడింగ్' అమలు



ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

రాష్ట్ర ప్రభుత్వం ఉపాధ్యాయుల సెలవులకు మంగళం పలికిందా.. అంటే ఔననే సమాధానం వినిపిస్తోంది. సిపిఎస్ రద్దు చేయాలని కోరుతూ ఉపాధ్యాయ సంఘాలు ఆందోళనలు నిర్వహిస్తున్న నేపథ్యంలో కొన్నేళ్లుగా ప్రభుత్వం కక్ష సాధింపులకు పాల్పడుతున్న విషయం విదితమే. తాజాగా రాష్ట్ర ప్రభుత్వం వుయ్ లవ్ రీడింగ్ పేరుతో వేసవిలోనూ షెడ్యూలు జారీ చేయడం వేధింపుల్లో భాగమేననే అభిప్రాయం ఉపాధ్యాయులు, ఉద్యోగ వర్గాల్లో వ్యక్తమవుతోంది. ఈ నెల ఒకటో తేదీ నుంచి ప్రభుత్వం 'వుయ్ లవ్ రీడింగ్ అమలు చేస్తోంది. ఉపాధ్యాయులకు ఇచ్చిన బాధ్యత కచ్చితంగా పూర్తి చేయాలని ఆదేశించింది. ప్రభుత్వ తాజా నిర్ణయంతో ఇప్పటివరకూ వెకేషన్ ఉద్యోగులుగా ఉన్న టీచర్లు నాన్-వెకేషన్ ఉద్యోగులుగా మారిపోయారు. దీంతో ఉపాధ్యాయ సంఘాల నేతలు మండిపడుతున్నారు. ప్రభుత్వ నిర్ణయం ప్రకారం తమకు తక్షణమే తమకు మిగతా ప్రభుత్వ ఉద్యోగుల మాదిరిగా ఏడాదికి 30 ఇఎల్స్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నారు.

వుయ్ లవ్ రీడింగ్ అమలు ఇలా....

జిల్లాలో ప్రభుత్వ, అన్‌ఎయిడెడ్, జిల్లా పరిషత్ పాఠశాలలు మొత్తం 990 ఉన్నాయి. ఆయా స్కూళ్లలో 1.21 లక్షల మంది విద్యార్థులు విద్యనభ్యసిస్తున్నారు. జిల్లావ్యాప్తంగా 5,279 మంది ఉపాధ్యాయులు విధులు నిర్వహిస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల ప్రకారం వేసవి సెలవుల్లో వారందరన్నీ టీచర్లు పర్యవేక్షించాల్సి ఉంది. ఆయా స్కూళ్లలో విద్యార్థుల సంఖ్యను బట్టి సుమారు 20 మంది విద్యార్థులతో వాట్సాప్‌లో ప్రత్యేక గ్రూప్‌గా ఏర్పడాలి. వారితో ఒక నోట్ బుక్‌ను నిర్వహించాలి. తరగతుల వారీగా మానవతా విలువలు, భాషా, సజనాత్మక, మేనేజ్‌మెంట్ నైపుణ్యాలు పెంచేలా కార్యక్రమాలు అమలు చేయాలి. కొన్ని గణిత సమస్యలను పరిష్కరించేలా చూడాలి. రోజూ ఉపాధ్యాయులు వారికి టచ్‌లో ఉండాలి. అంతేకాదు సెలవుల్లో నోట్‌బుక్‌లో పొందుపరిచిన అంశాలను పాఠశాలలు పున్ణప్రారంభమైన తర్వాత పూర్తిస్థాయిలో పరిశీలించాలి. సెలవుల్లో విద్యార్థులు చేసే పనులను సంబంధించి ఫొటోలు, వీడియోలు తీసి నివేదిక రూపంలో సేకరించాలి. దీనికోసం ప్రత్యేక కార్యాచరణ రూపొందించాలి. షెడ్యూల్ ప్రకారం విద్యార్థులతో పాటు వారి తల్లిదండ్రులను ఇందులో భాగస్వామ్యం చేయాలి. పుస్తకాలు చదివేలా విద్యార్థులను ప్రోత్సహిస్తూనే.. వారికి కొన్ని పుస్తకాలను సూచించాలి. గ్రంథాయాలకు వెళ్లి పుస్తకాలను తెచ్చుకొని చదవేలా అవగాహన కల్పించాలి. అవసరమైతే కొన్నింటిపై ఆన్‌లైన్ తరగతులు నిర్వహించాలి. క్రీడలు, డ్యాన్స్‌లు, యోగా కార్యక్రమంలో పిల్లలు పాల్గొనే విధంగా ఉపాధ్యాయులు ప్రోత్సహించాలి. ఇలా చెప్పుకుంటూ పోతే అనేక పర్యవేక్షణ బాధ్యతలను ఉపాధ్యాయులు వేసవి సెలవుల్లో చేపట్టాల్సి ఉంది. అంతేకాదు పాఠశాలల పున్ణప్రారంభం రోజున వాటిని బడిలో ప్రదర్శించాలనే షరతు పెట్టారు. అయితే గతంలో ఈ పరిస్థితి లేదన్నారు. కొన్ని ప్రత్యేక పరిస్థితుల్లోనే ప్రభుత్వం అప్పగించే పనులు నిర్వహించేవారని ఉపాధ్యాయులు చెబుతున్నారు. సెలవులు తీసుకున్నందుకు బదులుగా ఈఎల్స్ తగ్గిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.

విద్యార్థులపైనా తీవ్ర ప్రభావం

వేసవి వచ్చిందంటే పాఠశాలలకు సెలవుల కోసం విద్యార్థులే కాదు తల్లిదండ్రులు సైతం ఎదురు చూస్తుంటారు. ఎందుకంటే వేసవి సెలవుల్లో కుటుంబంతో కలిసి ఆటపాటలతో సందడి చేయాలని భావిస్తారు. అంతేకాక తల్లిండ్రులతో కలిసి తాత, అమ్మమ్మ, బంధువుల ఇళ్లతో పాటు పుణ్య క్షేత్రాలు, విహార యాత్రలకు వెళ్లాలనుకుంటారు. ఈ క్రమంలో స్థానికంగా పిల్లలు ఉండే అవకాశం లేదు. ఇటువంటి పరిస్థితుల్లో ప్రభుత్వం తాజాగా నిర్ణయించిన కార్యక్రమం ఎలా అమలవుతుందనేది ఇప్పుడు ప్రశ్నార్థకంగా మారింది. మరో వైపు స్మార్ట్ ఫోన్లు లేని విద్యార్థుల పరిస్థితి ఏమిటన్నది సందేహంగా మారింది. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులంతా మధ్య తరగతి, పేద కుటుంబాలకు చెందిన వారే. వారి తల్లిదండ్రుల వద్ద ఒక స్మార్ట్‌ఫోన్ లేదా లేదా ఒక కీప్యాడ్ ఫోన్ ఉండే అవకాశం ఉంది. అందరి వద్ద రెండేసి స్మార్ట్ ఫోన్లు ఉండవు. ఈ క్రమంలో తల్లిదండ్రులు పనులకు వెళ్లిపోతే విద్యార్థుల వద్ద ఫోన్ ఉండదు. ఈ సమయంలో ఉపాధ్యాయులు కూడా ఎలా పర్యవేక్షణ చేస్తారో అధికారులే చెప్పాల్సి ఉంది. స్మార్ట్ ఫోన్లు లేని పిల్లలను పర్యవేక్షణ చేపట్టడం ఎలా అన్న సందేహాలు అందరిలోనూ వ్యక్తమవుతున్నాయి.

వుయ్ లవ్ రీడింగ్ పక్కాగా అమలు

జిల్లాలో వుయ్ లవ్ రీడింగ్ పేరుతో ప్రభుత్వం అప్పగించిన ప్రోగ్రామ్‌ను పక్కాగా అమలు చేస్తున్నాం. జూన్ 11వ తేదీ వరకూ ఈ కార్యక్రమం జరుగుతుంది. ప్రతి పాఠశాలలోనూ విద్యార్థులకు లైబ్రరీలలోని పుస్తకాలను పంపిణీ చేశాము. చదివిన తర్వాత మరొక విద్యార్థికి అందజేసేలా రొటేషన్ చేసుకోవాలని సూచించాము. పిల్లలపై ఉపాధ్యాయులకు పూర్తిస్థాయిలో పర్యవేక్షణ ఉంటుంది.

- అబ్రహాం, డిఇఒ, తూర్పుగోదావరి జిల్లా

ఉపాధ్యాయులకు ఇఎల్స్ మంజూరు చేయాలి

ఇప్పటివరకు వెకేషన్ ఉద్యోగులుగా ఉన్న టీచర్లను వైసిపి ప్రభుత్వం నాన్-వెకేషన్ ఉద్యోగులుగా గుర్తించింది. ఈ మేరకు ఉపాధ్యాయులకు 30 రోజుల ఈఎల్స్‌ను మంజూరు చేయాల్సి ఉంది. అలా చేయకుండా ఉపాధ్యాయులకు అదనపు బాధ్యతలు అప్పగించడం సరైంది కాదు.

- ఎ.షరీఫ్ జిల్లా కార్యదర్శి యుటిఎఫ్.

నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలి

ప్రజాశక్తి-ముమ్మిడివరం, కొత్తపేట



ముమ్మిడివరంలో ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు

పంట నష్టపోయిన రైతులను తక్షణం ఆదుకోవాలని పలు ప్రజాసంఘాల నాయకులు డిమాండ్ చేశారు. అంబేద్కర్ కోనసీమ జిల్లాలోని ముమ్మిడివరం, కొత్తపేటలో ఎంఎల్‌సి ఇళ్ల వెంకటేశ్వరరావు, కౌలు రైతుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు, రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వి.కష్ణయ్య సోమవారం పర్యటించారు.

ముమ్మిడివరం మండలం ఠానేలంకలో ఇటీవల కురిసిన వర్షాల కారణంగా నష్టపోయిన రైతులను వారు పరామర్శించారు. వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎంఎల్‌సి వెంకటేశ్వరరావు మాట్లాడుతూ ఇలాంటి పరిస్థితులు సంభవించినప్పుడు కేరళ ప్రభుత్వం చేపడుతున్నట్టు రాష్ట్రాలు, ఇతర ప్రాంతాల నుంచి కోత కోసే దళాలను రప్పించి ఇటువంటి ప్రదేశాల్లో పని చేయించి రైతులకు రక్షణగా నిలబడాలని, యంత్రాలను కూడా రప్పించి రైతులకు తోడుగా నిలబడాలని సూచించారు. సిద్ధంగా ఉన్న ధాన్యాన్ని ఎప్పుడు, ఎంతకు కొంటారో తెలియని పరిస్థితి ఉందన్నారు. ఇప్పటికైనా అత్యవసర పరిస్థితిగా భావించి ధాన్యాన్ని కొనాలన్నారు. అవసరమైతే వాలంటీర్ల పర్యవేక్షణలో నష్టపోయిన రైతులను గుర్తించి వారికి నష్ట పరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. క్షేత్రస్థాయిలో రైతుల పరిస్థితి అగమ్య గోచరంగా ఉందని, కౌన్సిల్ సమావేశాల్లో ఈ విషయాన్ని ప్రవేశపెడతామని అన్నారు.

కౌలు రైతు సంఘం రాష్ట్ర కార్యదర్శి ఎం.హరిబాబు మాట్లాడుతూ జగన్ ప్రభుత్వం వ్యవసాయాన్ని పండగ చేసి చూపిస్తామని చెప్పిందని, కానీ రైతులు పండుగ కాదు కదా ఎంతో విషాదంలో ఉన్నారన్నారు. అకాల వర్షాలు వస్తే ఆదుకోవడానికి తగిన చర్యలు చేపట్టకపోవడమే దీనికి కారణమన్నారు. ఎకరానికి రూ.25 వేల నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. కౌలు రైతులు చాలా పెట్టుబడులు పెట్టి ఈరోజు పంటను అమ్ముకోలేక కమీషన్ వ్యాపారుల ద్వారా అమ్ముకుంటున్నారన్నారు. ప్రభుత్వం తాము ఇన్ని మెట్రిక్ టన్నులు కొన్నట్లు లెక్కలు చూపిస్తోందే తప్ప ఆచరణలో రైతులను ఎన్నో ఇబ్బందులకు ఈ ప్రభుత్వం గురి చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. తేమ శాతం ఆర్‌బికెల్లో సరిపోతుంది కానీ మిల్లు దగ్గర యంత్రాన్ని వేగంగా తిప్పి ఇంకా తేమశాతం ఎక్కువగా ఉందని చెప్పి ఆ తేడా శాతానికి కూడా డబ్బులు కట్టాలని చెప్తున్నారు. ఈ విధంగా ప్రతి ట్రాక్టర్‌కూ రూ.5 వేల నుంచి రూ.23 వేల వరకు మిల్లులకు కడితేనే వారు ఆ ధాన్యాన్ని తీసుకుంటున్నారన్నారు. ఈ విధంగా అష్టదిగ్బంధనం చేసి రైతాంగాన్ని ఈ ప్రభుత్వం చాలా ఇబ్బందులు పెడుతోందన్నారు.

రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షులు వి.కష్ణయ్య మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా కురిసిన అకాల వర్షాల నేపథ్యంలో రైతులందరూ చాలా ఆందోళన చెందారన్నారు. దీన్ని ఒక అత్యవసర పరిస్థితిగా భావించి అవసరమైన యంత్రాలను తెప్పించి, అవసరమైతే కోత కోసే కూలీలను రప్పించాలని ప్రభుత్వాన్ని కోరారు.

ఈ కార్యక్రమాల్లో వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు కారెం వెంకటేశ్వరరావు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు కుడుపూడి రాఘవమ్మ, కార్యదర్శి సఖిలే సూర్యనారాయణ, కౌలు రైతుల సంఘం జిల్లా కార్యదర్శి పీతల రామచంద్రరావు, సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, కెవిపిఎస్ నాయకులు ఎలమంచిలి బాలరాజు పాల్గొన్నారు.

పిటిఐ ఉద్యోగుల జిల్లా కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-రాజహేంద్రవరం

సమగ్ర శిక్ష పార్ట్ టైం ఇన్‌స్ట్రక్టర్ల సంఘం జిల్లా కమిటీ ఎన్నికైనట్లు ఆ సంఘం జిల్లా అధ్యక్షుడు మిరపరాజు తెలిపారు. ఆనం కళాకేంద్రం వద్దగల అంబేద్కర్ భవన్‌లో సోమవారం నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో కమిటీని ఎన్నుకున్నట్లు తెలిపారు. జిల్లా గౌరవాధ్యక్షునిగా బి.రాజలోవ, జిల్లా అధ్యక్షునిగా మిరప రాజు, జిల్లా కార్యదర్శిగా మోహిని, కోశాధికారిగా దుర్గాప్రసాద్, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా రామ్మోహన్, సలహాదారులుగా గాటి రాంబాబు, కె.రామ్‌ప్రసాద్, బి.వెంకటేష్, కె.మల్లేశ్వరి ఎన్నికయ్యారు. ఈ సమావేశంలో సమస్యలు పరిష్కరించాలని, ఆప్‌కాస్‌లో చేర్చాలని, పెండింగ్ వేతనాలు ఇవ్వాలని, వేతనాలు పెంచాలని, పని ఒత్తిడి తగ్గించాలని తీర్మానించారు.

ఎన్ని కేసులు పెట్టినా వెనక్కి తగ్గే ప్రసక్తి లేదు

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

టిడిపి వారిపై జగన్ ప్రభుత్వం అక్రమంగా ఎన్ని కేసులు పెట్టినా భయపడేది లేదని శ్రీకాకుళం ఎంపీ కింజరాపు రామ్మోహన్‌నాయుడు స్పష్టం చేశారు. సెంట్రల్ జైల్లో ఉన్న మాజీ ఎంఎల్‌సి ఆదిరెడ్డి అప్పారావు, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్ (వాసు)ను రాజమహేంద్రవరం సిటీ ఎంఎల్‌ఎ ఆదిరెడ్డి భవానీ శ్రీనివాస్, ఎంపీ రామ్మోహన్‌నాయుడు, పార్ట విశాఖ జిల్లా పార్లమెంట్ ఇన్‌ఛార్జ్ మతుకుమిల్లి భరత్ పరామర్శించారు. అనంతరం ఎంపీ రామ్మోహన్ నాయుడు మాట్లాడుతూ ఎవరూ ఫిర్యాదు చేయకుండానే ఆదిరెడ్డి అప్పారావు, ఆదిరెడ్డి వాసులపై అక్రమంగా కేసులు పెట్టి అరెస్టు చేశారన్నారు. దీనిబట్టి చూస్తుంటే ఆదిరెడ్డి కుటుంబంపై వ్యక్తిగత కక్ష స్పష్టంగా కనిపిస్తోందన్నారు. ఎంఎల్‌సి ఎన్నికల్లో ఓటు వేసినందుకో లేక రాజమండ్రిలో వీరి పర్యవేక్షలో మహానాడు జరుగుతుందనో లేక ఎంపీ అవినాష్ రెడ్డి సిబిఐ కేసు పక్కదారి పట్టించేందుకో నిబద్ధత కలిగిన నాయకులపై అభాండాలు వేయడం సరైన విధానం కాదన్నారు. త్వరలోనే వారు బెయిల్‌పై బయటకు వస్తారని, వచ్చిన తరువాత గతంలో కంటే పది రెట్లు ఎక్కువగా పని చేస్తారని చెప్పారు.



స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న జెసి

స్పందన అర్జీల పరిష్కారంలో చొరవ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ప్రజల అర్జీల పరిష్కారం కోసం అధికారులే చొరవ తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ ఎన్. తేజ్ భరత్ పేర్కొన్నారు. సోమవారం ప్రజల నుంచి స్పందన అర్జీలను డిఆర్ఒ జి.నరసింహులుతో కలిసి ఆయన స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి భరత్ మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వం స్పందన అర్జీల పరిష్కారం కోసం అత్యంత ప్రాధాన్యత ఇస్తున్నట్టు తెలిపారు. దీనిలో భాగంగా జెకెసి 1902 టోల్ ఫ్రీ నెంబర్ తీసుకు వచ్చారని చెప్పారు. స్పందనలో 141 అర్జీలు వచ్చాయని పేర్కొన్నారు.

ప్రసన్నకు రాంబాబు అభినందన

ప్రజాశక్తి-నిడదవోలు

10వ తరగతిలో 561 మార్కులతో నిడదవోలు 10వ వార్డు బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థిని అమరపురి ప్రసన్న హైస్కూల్ ప్రథమ స్థానం సాధించడంతో కెవిపిఎస్ రాష్ట్ర నాయకులు జువ్వల రాంబాబు ఆమెను అభినందించారు. ఆమెకు శాలువ కప్పి మెడల్ అందించి సత్కరించారు.

మాంసం వ్యర్థాల సమస్యపై వినతి

ప్రజాశక్తి-నిడదవోలు

నిడదవోలు మార్కెట్‌లో కోసివేసిన మాంసం వ్యర్థాలు, ద్రవాలు మార్కెట్‌లో వేయకుండా తక్షణమే నిషేధించాలని పట్టణ ప్రజల సంక్షేమ సంఘం అధ్యక్షుడు జువ్వల రాంబాబు విజ్ఞప్తి చేశారు. సంఘం తరపున మున్సిపల్ కమిషనర్ పద్మావతికి ఈ మేరకు సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో అస్మత్ వినోద్, తూరుగోపు సర్వేశ్వర రావు పాల్గొన్నారు.

రైతు భరోసా యాత్రం ప్రారంభం

ప్రజాశక్తి-చాగల్లు

మండలంలోని చాగల్లులో సోమవారం జనసేన పార్టీ ఆధ్వర్యంలో రైతు భరోసా యాత్ర ప్రారంభించారు. ఈ సందర్భంగా జనసేన పార్టీ నాయకురాలు శెట్టి సుభాషిణి మాట్లాడుతూ అకాల వర్షం కారణంగా నష్టపోయిన రైతులకు సాయం చేయాలని, మొలకెత్తిన ధాన్యాన్ని ప్రభుత్వమే కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏడిద వీరరాఘవులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు

శ్రీ చైతన్య విద్యార్థుల ఉత్తమ ప్రతిభ

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం

ఆర్యాపురం శ్రీచైతన్య స్కూల్ విద్యార్థులు నూరు ఉత్తీర్ణత సాధించి ఉత్తమ ప్రతిభ చూపారని పాఠశాల హెచ్‌ఎం ఎ.సురేంద్ర తెలిపారు. శివ సుబ్రమణ్యం 600కు 589 మార్కులతో రాష్ట్ర స్థాయిలో 8వ ర్యాంకు సాధించగా.. దేవాశిష్ 584 మార్కులతో క్యాంపస్ సెకండ్ ర్యాంక్, సజన్ 581 మార్కులతో క్యాంపస్ మూడో ర్యాంక్ సాధించారని తెలిపారు. 20 మంది విద్యార్థులు 550 మార్కులకు పైగా సాధించారన్నారు. వీరిని ఎజిఎం వైఎన్‌శ్రీనివాస్, వై.రామాంజనేయులు అభినందించారు.

ఆదిరెడ్డిపై కేసులను తక్షణం ఎత్తివేయాలి


ప్రజాశక్తి-రాజమహేంద్రవరం



అఖిలపక్ష సమావేశంలో పాల్గొన్న పలువురు నాయకులు

ప్రభుత్వం అక్రమంగా అరెస్టు చేసిన టిడిపి సీనియర్ నేత ఆదిరెడ్డి అప్పారావు, పార్టీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ఆదిరెడ్డి శ్రీనివాస్(వాసు)పై పెట్టిన అక్రమ కేసులను తక్షణమే ఎత్తివేయాలని రాజమహేంద్రవరం అఖిలపక్షం రౌండ్ టేబుల్ సమావేశం డిమాండ్ చేసింది. స్థానిక ఆనం రోటరీ హాల్లో సిపిఐ జిల్లా కార్యదర్శి తాటిపాక మధు అధ్యక్షతన సోమవారం అఖిలపక్షం సమావేశం నిర్వహించారు. తెలుగుదేశం, జనసేన, కాంగ్రెస్, సిపిఐ, సిపిఎం, బిఎస్‌పి, ఆప్, న్యాయవాద సంఘాలు, ప్రజాసంఘాలకు చెందిన ప్రతినిధులు పాల్గొన్నారు. ప్రముఖ న్యాయవాది ముప్పాళ్ల సుబ్బారావు, మాజీ ఎంఎల్‌ఎ నల్లమిల్లి రామకష్ణ రెడ్డి (టిడిపి), మాజీ ఎంఎల్‌సి కందుల దుర్గేష్ (జనసేన), బాలేపల్లి మురళీధర్ (కాంగ్రెస్), బి.పవన్ (పిపిఎం), అతిల రాజు (ఆమ్ ఆద్మీ), శ్రీను (బిఎస్‌పి), మేడా శ్రీనివాస్ (ఆర్‌పిసి), కిరణ్ (న్యూడెమోక్రసీ) మాట్లాడారు. నాలుగేళ్లుగా ప్రజావ్యతిరేక విధానాలతో పాలన సాగిస్తున్న జగన్ ప్రభుత్వం ప్రశ్నించే గొంతుకలను నొక్కడమే లక్ష్యంగా పని చేస్తోందనప్నారు. 40 ఏళ్లుగా ఆదిరెడ్డి కుటుంబం ప్రభుత్వ నిభందనల ప్రకారం వ్యాపారం సాగిస్తున్నారని, ఏ రోజు ఏ వ్యక్తి ఫిర్యాదు చేయలేదని, అటువంటిది ఈరోజున రాష్ట్ర ప్రభుత్వం రాజకీయ వేధింపుల్లో భాగంగా అక్రమంగా అరెస్ట్ చేయించిందన్నారు. ఈ సమావేశంలో వేణుగోపాలరాయుడు, నవీన్ కుమార్, మణేశ్వరరావు, కుంద్రపు రాంబాబు, వి.కొండలరావు, సప్పా రమణ, అనుశ్రీ సత్యనారాయణ పాల్గొన్నారు.

కార్టూ'నిజం'





సీతానరంలో..

ఘనంగా యూత్ రెడ్ క్రాస్ దినోత్సవం

ప్రజాశక్తి-రాజమహేంద్రవరం, సీతానగరం

ఎస్‌కెవిటి మహిళా డిగ్రీ కళాశాలలో యూత్ రెడ్ క్రాస్ దినోత్సవం సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవ కుమారి పర్యవేక్షణలో స్వర్ణాంధ్ర వద్ధాశ్రమంలో పండ్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సిహెచ్‌వివి.శ్రీనివాస్, కె.వీరలక్ష్మి, ఎం.కాస్మ, పి.శ్రీదేవి, కె.చిన్నిబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి, కళాశాల ప్రత్యేకాధికారి డాక్టర్ సిహెచ్ కష్ణ అభినందించారు. సీతానగరం మండలం రఘుదేవపురంలో డాక్టర్ సత్యం రమేష్ బాబు ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తహశీల్దారు సత్యనారాయణ రాజు, అడ్వకేట్ గొట్టిముక్కల అనంతరావు మాట్లాడారు. చలివేంద్రం ఏర్పాటు చేసి 200 మందికి మజ్జిగ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో రాజు, డాక్టర్ బాబు, సుధాకర్, మధు, రమేష్, డి.సోమయాజులు, పి. హెచ్.సి సిబ్బంది పాల్గొన్నారు.

వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభం

పలుచోట్ల సోమవారం విద్యార్థులకు వేసవి విజ్ఞాన శిబిరాలు ప్రారంభించారు.

ప్రజాశక్తి-యంత్రాంగం



రాజమహేంద్రవరంలో మాట్లాడుతున్న డిఐ దిలీప్ కుమార్

రాజమహేంద్రవరం సీతంపేట గ్రంథాలయంలో శిబిరాన్ని నగర విద్యాశాఖ అధికారి దిలీప్ కుమార్ ప్రారంభించారు. మాతశ్రీ విద్యాసంస్థ డైరెక్టర్ అరిగెల బాబు, చెక్క తాతారావు, కె.సుగుణ కుమారి, రిసోర్స్ పర్సన్స్ కృష్ణ మోహన్, పిచ్చుక రాంబాబు, ఎబి.శర్మ, సతీష్ కుమార్ పాల్గొన్నారు. **కొవ్వూరు రూరల్** గ్రంథాలయ సంస్థ ఆధ్వర్యంలో కొవ్వూరులో వేసవి విజ్ఞాన శిబిరాన్ని మున్సిపల్ చైర్‌పర్సన్ భావన రత్నకుమారి ప్రారంభించారు. లైబ్రేరియన్ త్రినాథ్ పాల్గొన్నారు. **కడియం** గ్రంథాలయంలో నిర్వహించే వేసవి విజ్ఞాన శిక్షణా శిబిరాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని ఎంఇఒ లజపతిరాయ్, ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీత చిలుకూరి శ్రీనివాసు అన్నారు. గ్రంథాలయంలో 35 రోజులు పాటు నిర్వహించే వేసవి శిక్షణా శిబిరాన్ని ఎంఇఒ సోమవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ అధికారి శెట్టిపల్లి శ్రీదేవి నిర్మల, దేవరపు నిలకంఠం, హనుమంతరావు, వేంకటేశ్వర రావు, ఉపాధ్యాయులు భద్రరావు, నాగేశ్వరావు, కృష్ణమూర్తి, అబ్బులు పాల్గొన్నారు. **చాగల్లు** గ్రంథాలయంలో శిబిరాలు ఘనంగా ప్రారంభించారు. ఉప సర్పంచ్ ముళ్లపూడి ఉదయ భాస్కర్, చంద్రవరంలో సర్పంచ్ మద్దిపాటి శ్రీరామ మూర్తి ప్రారంభించారు. సానబోయిన అర్జున్ రావు, లైబ్రేరియన్ గద్దె శ్రీనివాసరావు, కె.సుమన్ కుమార్ పాల్గొన్నారు. **అనపర్తి** శాఖా గ్రంథాలయంలో లైబ్రేరియన్ జి.అభిలాష్ ప్రారంభించారు. **పెరవలి** ముక్కామల గ్రంథాలయంలో సర్పంచ్ కేతా త్రిమూర్తులు శిబిరాన్ని ప్రారంభించారు. వైస్ ఎంపిపి వేంద్ర శ్రీనివాస్, గండేపల్లి రామకష్ణ, సూర్య నారాయణ, కరుటూరి విశ్వనాథం, కె.వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. **దేవరపల్లి** గ్రంథాలయంలో సర్పంచ్ కడిమి వీరకుమారి వేసవి విజ్ఞానశిబిరం ప్రారంభించారు. భాష్యం స్కూల్ ప్రిన్సిపల్ పేరయ్య నాయుడు, ఉపాధ్యాయులు రామారావు, గ్రంథపాలకుడు కెవికె.ప్రసాద్ పాల్గొన్నారు.



కడియంలో..



సమావేశంలో పాల్గొన్న ఎంపిపి, సభ్యులు

రైతులకు అధికారులు అండగా ఉండాలి

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

ప్రభుత్వం నుంచి రైతులకు అందజేస్తున్న సహకారం పూర్తిగా రైతులకు చేరేలా చర్యలు తీసుకోవాలని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి అధికారులకు సూచించారు. సోమవారం మండల పరిషత్ కార్యాల యంలో అధికారులతో ఆమె సమీక్షా సమావేశం నిర్వహించారు. ఇటీవల కురిసిన వర్షాలకు దెబ్బతిన్న పంటలు, ధాన్యం కొనుగోలు కేంద్రాల పనితీరు, నష్టపోయిన రైతుల గురించి వివరాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు. ఎంపిడిఒ ఎ.శ్రీనివాస్, వ్యవసాయ అధికారి ఎం.విశ్వాసరావు, ఎంఇఒ పివిఎస్.నాగరాజు, ఇఒపిఆర్‌డి ముత్యం వీరాస్వామి నాయుడు, కాంతారావు పాల్గొన్నారు.

వీరవరంలో సచివాలయం ప్రారంభం

ప్రజాశక్తి-కడియం

మండలంలోని వీరవరంలో గడప గడపకూ కార్యక్రమంలో భాగంగా నూతనంగా నిర్మించిన సచివాలయాన్ని వైసిపి రూరల్ కో ఆర్డినేటర్ చందన నాగేశ్వర్ సోమవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా చందన మాట్లాడుతూ నూతనంగా నిర్మించిన సచివాలయ భవనం అన్ని సదుపాయాలతో ఉందన్నారు. అనంతరం వీరవరం చేనేత పరపతి సంఘాన్ని సందర్శించారు. అక్కడ ఉత్పత్తులను పరిశీలించారు. ఆయన వెంట సర్పంచ్ బత్తుల నళినీ రాము, పార్టీ మండల అధ్యక్షుడు స్టాలిన్, దొంతంశెట్టి వీరభద్రయ్య, రేమెళ్ల ప్రసాద్, రేమెళ్ల హరీష్, బత్తుల రాజబాబు, కొత్తపల్లి రాము, భీమిరెడ్డి నాగేంద్ర, తిరుమలశెట్టి శ్రీను, ఈలి గోపాలం, ఊటుకూరి శైలజ పాల్గొన్నారు.



విగ్రహాన్ని ఆవిష్కరిస్తున్న ఎంఎల్‌ఎలు

కొత్తపల్లిలో 'మీ భవిష్యత్ మా బాధ్యత'

ప్రజాశక్తి -గోకవరం

మండలంలోని కొత్తపల్లిలో టిడిపి ఆధ్వర్యారన మీ భవిష్యత్తు మా బాధ్యత ఇంటింటి ప్రచార కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షుడు, జగ్గంపేట మాజీ ఎంఎల్‌ఎ జ్యోతుల నెహ్రూ పాల్గొని మాట్లాడారు. తాను ఎంఎల్‌ఎగా నియోజకవర్గంలోమ చేపట్టిన అభివద్ధిని వివరించారు.

మూలారెడ్డి లేని లోటు తీర్చలేనిది

ప్రజాశక్తి-బిక్కవోలు

అనపర్తి మాజీ ఎంఎల్‌ఎ నల్లమిల్లి మూలారెడ్డి లేని లోటు తీర్చలేదనిదని ఎంఎల్‌ఎలు గోరంట్ల బుచ్చియ్య చౌదరి, చినరాజప్ప అన్నారు. సోమవారం మూలారెడ్డి విగ్రహాన్ని వారు ఆవిష్కరించరాఉ. ఈ సందర్భంగా బుచ్చయ్య చౌదరి మాట్లాడుతూ మూలారెడ్డి రాజకీయ భీష్ముడన్నారు. ఐదుసార్లు ఎంఎల్‌ఎగా గెలిచినా ఎటువంటి అవినీతి మచ్చ పడని వ్యక్తి అన్నారు. ఆయన సలహాలు తనకు ఎంతో ఉపయోగపడ్డాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంఎల్‌ఎ రామకష్ణారెడ్డి, నాగేశ్వరరావు, బేరా వేణమ్మ, వేణుగోపాల్ రెడ్డి, దేవానంద రెడ్డి పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

ఎబివిపి కార్యకర్తలపై కేసు నమోదు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం
ఎబివిపి కార్యకర్తలపై ప్రకాష్ నగర్ పోలీసులు సోమవారం కేసు నమోదు చేశారు. పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం.. ఎబివిపి కార్యకర్తలు శశి కాలేజీ పై దాడి చేశారు. కళాశాల కార్యాలయంలో పది ప్లాస్టిక్ చైర్లు, వాటర్ టిన్నును ధ్వంసం చేసినట్లు తెలిపారు. ఈ నేపథ్యంలో కాలేజీ యాజమాన్యం పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ఈ మేరకు కేసు నమోదు చేసి సిసి ఫుటేజ్ ఆధారంగా దర్యాప్తు చేస్తున్నారు.

జూనియర్ అసిస్టెంట్ ఇంట్లో ఎసిబి తనిఖీలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్
కాకినాడ జిల్లా జి.జి.హెచ్‌లో జూనియర్ అసిస్టెంట్‌గా విధులు నిర్వహిస్తున్న ఇంటి సత్యనారాయణ ఆదాయానికి మించి ఆస్తులు సంపాదించినట్టు అందిన సమాచారం మేరకు దాడులు నిర్వహించినట్టు సోమవారం ఎసిబి డిఎస్‌పి సిహెచ్ సౌజన్య తెలిపారు. కాకినాడ రూరల్ మండలం ఇంద్రపాలెంలో సత్యనారాయణ ఇంట్లో, అతని సోదరుడి ఇంట్లో తనిఖీలు నిర్వహించి ఆదాయానికి మించిన ఆస్తులు గుర్తించినట్లు ఆమె తెలిపారు. ఈ దాడుల్లో బంగారు వెండి ఆభరణాలు, నాలుగు కీలక డాక్యుమెంట్లు లభ్యమయ్యాయని తెలిపారు. వీటి విలువ ప్రభుత్వ లెక్కల ప్రకారం సుమారు రూ.3 కోట్లు ఉంటుందన్నారు. కాకినాడ ప్రభుత్వ ఆసుపత్రులో ఆయన పనిచేస్తున్న సెక్షన్‌లో ఆయన కంప్యూటర్ నుంచి పలు సమాచారం సేకరించినట్లు తెలిపారు. ఈ దాడుల్లో రాజమహేంద్రవరం సిఐలు వి.పుల్లారావు, వాసు కృష్ణ, బి.శ్రీనివాసరావు, సతీష్, వైజాగ్ సిఐలు విజయ్‌కుమార్, శ్రీనివాస్, సతీష్,సిబ్బంది పాల్గొన్నారు.

డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులో ఐదుగురికి జరిమానా

ప్రజాశక్తి - పెద్దాపురం
పెద్దాపురం సిఐ షేక్ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో పోలీ సులు జరిపిన తనిఖీల్లో మద్యం సేవించి వాహనాలు నడుపుతున్న ఐదుగురుపై డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు నమోదు చేసి సోమవారం మెజిస్ట్రేట్ కోర్టులో హాజరు పరిచారు.వీరికి ఎజెఎఫ్ సిఎం మెజిస్ట్రేట్ ఎ.మల్లేశ్వరి ఒక్కొక్కరికి రూ.10 వేలు జరిమానా విధిస్తూ, జరిమానా చెల్లించని పక్షంలో ఒక్కొక్కరికి నెల రోజులు జైలు శిక్ష విధిస్తూ తీర్పు చెప్పారు.

బెదిరింపులకు పాల్పడిన నలుగురు అరెస్ట్

ప్రజాశక్తి-గోపాలపురం
ఒక వ్యక్తిని డబ్బులు డిమాండ్ చేసిన కేసులో నలుగురిని అరెస్టు చేసి కొవ్వూరు కోర్టుకు తరలించినట్లు ఎస్ఐ కె.రామకష్ణ తెలిపారు. సోమవారం పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పోలీసు స్టేషన్ పరిధిలో గత నెల 24న రాత్రి సమయంలో వ్యవసాయం చేసుకుని జీవిస్తున్న ఒక ఆసామిని ఒక మహిళ విషయంలో బెదిరించి డబ్బులు డిమాండ్ చేశారని అన్నారు. డబ్బులు ఇవ్వకపోతే చంపేస్తామని బెదిరించినట్లు బాధితుడు ఫిర్యాదు చేశాడన్నారు. ఈ మేరకు కేసులో నిందుతులు అయిన కోయ చంద్ర శేఖర్, నడవపల్లి సతీష్, కొరపాటి మణి కుమార్, ఆకుల వెంకట విఘ్నేష్‌లను కొవ్వూరు డిఎస్‌పి వివిఎన్.వర్మ ఆధ్వర్యంలో నల్లజర్ల సిఐ కె.లక్ష్మణ రెడ్డి, గోపాలపురం ఎస్ఐ కె.రామకష్ణ, సిబ్బంది సహాయంతో ఈనెల 7న అరెస్టు చేశారన్నారు. నిందితుల నుంచి రూ. 75వేలు, ఏడు సెల్ ఫోన్లు, రెండు మోటార్ సైకిళ్ల స్వాధీనం చేసుకున్నారని అన్నారు.

రుణయాప్‌ల వేధింపులకు యువకుని బలవన్మరణం

ప్రజాశక్తి-కడియం
రుణయాప్ ల నిర్వాహకుల వేధింపులు తాళలేక యువకుడు బలవన్మరణానికి పాల్పడ్డాడు. శనివారం సాయంత్రం ఈ ఘటనలో కడియంలో జరిగింది. ఈ ఘటనపై ఆదివారం పోలీసులు కేసు నమోదుచేశారు. వారు తెలిపిన వివరాలు ఇవి.. కడియం గ్రామంలోని భాస్కర్ నగర్ ప్రాంతానికి చెందిన సురకాసుల శ్రీను దర్జీ పనిచేస్తాడు. ఈయనకు ఇద్దరు కుమారులు. చిన్న కుమారుడు సురకాసుల హరికృష్ణ ఇంజినీరింగ్ మొదటి సంవత్సరం చదువుతున్నాడు. హరికృష్ణ వ్యక్తిగత అవసరాల నిమిత్తం ఈ ఏడాది జనవరిలో రుణయాప్‌ల ద్వారా నగదు పొందాడు. తిరిగి చెల్లించేందుకు మరికొన్ని యాప్‌ల్లో రుణాలు తీసుకున్నాడు. ఎంతమొత్తం చెల్లించినా వేధింపులు ఆగకపోవడంతో స్థానిక పోలీసులను ఆశ్రయించాడు. పోలీసులు దర్యాప్తు చేయడంతో తాత్కాలికంగా వేధింపులు నిలిచినట్లు సమాచారం. మరలా కొద్దిరోజుల నుంచి యథావిధిగా వేధింపులు మొదలు కావడంతో శనివారం సాయంత్రం ఇంటిలో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని హరికృష్ణ మరణించాడని తండ్రి తెలిపారు. కుమారుని ఫోన్ ను పరిశీలించగా నగ్న చిత్రాలు, అసభ్య పదజాలాలతో కూడిన వాట్సాప్ మెసేజ్ లు ఉన్నాయని తన కుమారుడి బలవన్మరణానికి కారకులైన రుణయాప్ నిర్వాహకులపై చర్యలు తీసుకోవాలని మృతుని తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. గతంలో కూడా ఇదే ప్రాంతానికి చెందిన కోలా సతీష్ అనే ఒక యువకుడు యాప్ ల వేధింపుల కారణంగా రైలు క్రింద పడి బలవన్మరణం చెందిన విషయం విదితమే.

పిడిఎస్ బియ్యం స్వాధీనం

ప్రజాశక్తి-మండపేట
స్థానిక రాజారత్న రోడ్డులో పశువుల షెడ్ లో నిల్వచేసిన 2050 కిలోల పిడిఎస్ బియ్యాన్ని విజిలెన్స్, రెవెన్యూ, సివిల్ సప్లయి అధికారులు సోమవారం సాయంత్రం స్వాధీనం చేసుకున్నారు. 41 బస్తాల్లో సుమారు 2050 కిలోల బియ్యాన్ని స్వాధీనం చేసుకుని ఆనందారెడ్డి, సోమేశ్‌కుమార్, బాల సుబ్రహ్మణ్యం, ఐ.పెద్దిరెడ్డి సత్యనారాయణ, కావల వీర్రాజు, మఠంశెట్టి రామకష్ణలపై 6-ఏ కింద కేసు నమోదు చేశారు. వారి నుంచి మూడు మోటార్ సైకిళు స్వాధీనం చేసుకున్నారు. ఎలక్ట్రానిక్ కాటా సీజ్ చేశారు. వీటి విలువ సుమారుగా రూ.1,27,00 ఉంటుందని అన్నారు. ఈ తనిఖీలలో విజిలెన్స్ అధికారులు కే కుమార్, సత్యకిషోర్, ఎం ఎస్ ఓ సుబ్బరాజు తదితరులు పాల్గొన్నారు.

యానాం వార్తలు


ఎంఎల్ఎ అశోక్ సమక్షంలో ఆర్ఎఒకు వినతి పత్రం అందిస్తున్న గ్రామస్తులు

శ్మశాన వాటిక సమస్యపై గ్రామస్తుల వినతి

ప్రజాశక్తి - యానాం
యానాం భీమ్ నగర్, యుకెవి నగర్, వికాస్ కాలనీ, సిద్ధార్థ నగర్ గ్రామాలకు చెందిన కనకాలపేట ఏటిగట్టు రోడ్డులో గల హిందూ దళిత స్మశాన వాటిక భూమిను ఇతరులు ఎవరూ ఆక్రమించకుండా చర్యలు తీసుకుని అక్కడ జరుగుతున్నటువంటి చేపల వ్యాపారులకు రేకుల షెడ్లు వెయ్యకుండా అక్కడ నుండి ఆ వ్యాపారాలను ఇందిరాగాంధీ మార్కెట్ కాంప్లెక్స్‌లోకి తరలించే విధంగా ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ సమక్షంలో ఆర్ఎఒ మునిస్వామి, మున్సిపల్ కమిషనర్ ద్విజ్ గోయల్, పోలీస్ అధికారులు చర్యలు చేపట్టాలని కోరుతూ నాలుగు గ్రామాల ప్రజలు, పొనుగుమట్ల విష్ణుమూర్తి సోమవారం వినతిపత్రాన్ని అందించారు. స్థానిక భీమ్‌నగర్ అంబేద్కర్ విగ్రహం వద్ద నుండి నాలుగు గ్రామాల ప్రజలు ర్యాలీగా వెళ్లి ఆర్ఎఒ కార్యాలయానికి చేరుకుని ఆర్ఎఒకు వినతి పత్రాలు అందించారు. విష్ణుమూర్తి మాట్లాడుతూ ప్రభుత్వం వ్యాపారులకు రేకుల షెడ్లు నిర్మించాలనే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలని అన్నారు. ఈసందర్భంగా ఎంఎల్ఎ అశోక్ మాట్లాడుతూ అక్కడ ఉన్న డంపింగ్ యార్డ్ సమస్యను తొలగించిన వెంటనే ఎంఎల్ఎ నిధుల నుండి స్మశాన వాటిక చుట్టూ గోడను నిర్మిస్తామని, మౌలిక సదు పాయాలు ఏర్పాటు చేస్తామని ప్రజలకు హామీ ఇచ్చారు. కార్యక్రమంలో నాలుగు గ్రామాల పెద్దలు, మహిళలు,యువకులు పాల్గొన్నారు.

ఎంఎల్ఎ అశోక్‌కు సన్మానం

ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ కి మెట్టకూరు రమాబాయి నగర్ గ్రామానికి చెందిన ఆదిమూలం కృష్ణ, కుటుంబ సభ్యులు సోమవారం అభినందన సత్కార సభ ఏర్పాటుచేసి ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో పండు సిద్ధార్థ కుమార్, పులవర్తి శ్రీను, ఎస్ఆర్ఎంటి మూర్తి, చెక్కల అరుణ్ కుమార్, గొల్లపల్లి అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పాలిటెక్నిక్‌లో ప్రవేశానికి దరఖాస్తుల ఆహ్వానం

యానాం డాక్టర్ బీఆర్ అంబేడ్కర్ ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో 2023-24 విద్యా సంవత్సరానికి గాను వివిధ డిప్లొమో కోర్సుల్లో ప్రవేశానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు ప్రిన్సిపల్ వేలాయుధం ప్రకటనలో తెలిపారు.డిప్లొమో ఇన్ సివిల్ ఇంజినీరింగ్,ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్ ఇంజినీరింగ్, కంప్యూటర్ ఇంజినీరింగ్ కోర్సుల్లో ప్రథమ సంవత్సరంలో ప్రవేశానికి ఇంటర్మీ డియట్ ద్వితీయ సంవత్సరం,ఐటీఐ ఉత్తీర్ణులైనవారు అర్హులన్నారు. పుదుచ్చే రితో పాటు ఇతర రాష్ట్ర నివాసితులు సైతం దరఖాస్తు చేసుకోవచ్చన్నారు. దరఖాస్తులను వచ్చే నెల 9లోగా సమర్పించాలని, మరిన్ని వివరాలకు 8317643747 ఫోన్ నెంబరును సంప్రదించాలని కోరారు.


జార్జి పేటలో మైక్రో ఫిల్టర్‌ను ప్రారంభిస్తున్న ఎంఎల్ఎ సతీష్ కుమార్

అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు

ప్రజాశక్తి - తాళ్లరేవు
రూ. కోటి 4 లక్షలతో చేపట్టనున్న అభివృద్ధి పనులకు ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. తాళ్ళరేవు మండలం జార్జిపేట ఎంఎల్.కె నగరలో ఒఎన్‌జిసి సిఎస్ఆర్ నిధులు రూ.36 లక్షలతో నూతనంగా నిర్మించిన వాటర్ ట్యాంకును, జార్జిపేట కుళాయిచెరువు వద్ద రిలయన్స్ ఇండస్ట్రీస్ ఆధ్వర్యంలో రూ. 15లక్షలతో నిర్మించిన మైక్రోఫిల్టర్‌ను ఎంఎల్ఎ ప్రారంభించారు. జలజీవన్ మిషన్ నిధులు రూ.49లక్షలతో పి.మల్లవరంలో నిర్మించనున్న వాటర్ ట్యాంకుకు ఆయన శంకుస్థాపన చేశారు.

పిల్లంకలో ఎంఎల్ఎ పొన్నాడ గడపగడపకూ..
తాళ్ళరేవు మండలం పిల్లంకలో ముమ్మిడివరం ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇంటింటికి వెళ్లిప్రభుత్వం అందిస్తున్న లబ్ధిని సతీష్ కుమార్ ప్రజలకు వివరించారు. ఆయా కార్యక్రమాల్లో ఎంపిపి రాయుడు సునీత, జడ్‌పిటిసి దొమ్మేటి సామ్యూల్ సాగర్, చింతలపాటి శ్రీనివాసరాజు, ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నా రాయణ, రాయుడు గంగాధర్, సాగి బుజ్జి, సర్పంచ్‌లు పేర్ని ఆదినారాయణ, ముద్దన శివరాంప్రసాద్, ఎంపిటిసి బీమాబాయి, శ్రీకృష్ణ, వాసు, పాల్గొన్నారు.


ఎస్‌బిఐ సర్వీస్ పాయింట్ ప్రారంభిస్తున్న బాబు

ఎస్‌బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్ ప్రారంభం

ప్రజాశక్తి - పెద్దాపురం
పెద్దాపురం మెయిన్ రోడ్ లో చిక్కాల సురేంద్ర సోదరులు నూతనంగా ఏర్పాటు చేసిన ఎస్‌బిఐ కస్టమర్ సర్వీస్ పాయింట్‌ను సోమవారం పెద్దాపురం నియోజకవర్గ జనసేన ఇంచార్జ్ తుమ్మల రామస్వామి (బాబు) ప్రారం భించారు. కార్యక్రమంలో ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా జనసేన కార్యదర్శి కొప్పిరెడ్డి నాగబాబు,పెద్దాపురం జనసేన అధ్యక్షులు పొలమర శెట్టి సత్తిబాబు, ఉపాధ్యక్షులు ఒబిలి శెట్టి గణేష్, జనసేన యువత అధ్యక్షులు తమనార లక్ష్మణ్ దివాకర్, ఉపాధ్యక్షులు నామా సతీష్, చిన్ని రాము, వెంకటనాయుడు పాల్గొన్నారు.

గుర్తుతెలియని జంతువు సంచారం

- గేదె, దూడపై దాడి
- చిరుతపులి అంటూ గామస్తుల భయాందోళనలు
- రేసు కుక్కలు అంటున్న అటవీ అధికారులు


సంఘటనా స్థలాన్ని పరిశీలిస్తున్న అటవీ అధికారులు

ప్రజాశక్తి - గండేపల్లి
గండేపల్లి మండలం ఉప్పలపాడు. గ్రామ శివారు పొలాల్లో పశువులపై గుర్తు తెలియని జంతువు దాడి.. చిరతపులిగా అనుమానాన్ని వ్యక్తం చేస్తున్న గ్రామస్తులు దీంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు.. గ్రామంలో. అంకం నూకరాజు. అనే రైతు పశువుల పాకలో ఉన్న లేక దూడపై దాడి చేసి తీవ్రంగా గాయపరిచింది. విషయం తెలిసిన డిఎఫ్ఒ ఐ.కవి రాజు, కాకినాడ రేంజర్ టి.సత్యనారాయణ సిబ్బందితో సంఘటన స్థలాన్ని పరిశీంచారు. ఇది పులికి సంబంధించిన దాడి కాదని. రేసు కుక్కగా దాడి అయి ఉండవచ్చని, దీనిపై విచారణ కొనసాగిస్తామని అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా కాకినాడ రేంజర్ టి.సత్యనారాయణ. మాట్లాడుతూ మీడియాలో వస్తున్న వార్తలు వాస్తవం కాదన్నారు. ఈ విషయమై రైతులు, ప్రజలు భయంతో చెందవలసిన అవసరం లేదని సత్యనారాయణ వెల్లడించారు.

రాగమ్మ చెరువులో చేపల మృత్యువాత

-ఆందోళనలో మత్స్యకారులు


చెరువులో మరణించిన చేపలు

ప్రజాశక్తి - పెద్దాపురం
పెద్దాపురం మండలం రాయ భూపాలపట్నంలోని రాగమ్మ చెరువులో సోమవారం వేలాది చేపలు మరణించి నీటిపై తేలడంతో ఈ చెరువు లీజు దారులైన మత్స్య సహకార సంఘం సభ్యులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. మత్స్య సంపద చేతికి అంది వచ్చే సమయంలో లక్షలు విలువ చేసే చేపలు మరణించాయని మత్స్య సహకార సంఘం అధ్యక్ష కార్యదర్శులు వడ్లపాటి చిన్న, ముసలయ్య, పెదపాటి సూరిబాబు, నరాల సత్యనారాయణ ,ఇంజుమళ్ల సూరిబాబు, రాయి దొరబాబు ఆవేదన వ్యక్తం చేశారు చెరువు నీటిలో విషం కలపటం వల్లనే ఇలా జరిగి ఉంటుందని తాము అనుమానిస్తున్నామన్నారు. ఈ సంఘటనపై అధికారులు పరిశీలన జరిపి ప్రభుత్వం ద్వారా తమకు న్యాయం చేయాలని విజ్ఞప్తి చేశారు.

మరణించిన చేపలు, నీటిని ల్యాబ్ కు పంపించాం
ఈ సంఘటనపై సమాచారం తెలిసిన వెంటనే ఎఫ్‌డిఒ కె.ప్రకాశరావు, విఎస్ ఎ పద్మశ్రీ, శ్రీనివాస్‌లు సంఘటన స్థలానికి వచ్చి చనిపోయిన చేపలను, చెరువు నీటిని పరిశీలించారు. చెరువు నీటిని, మరణించిన చేపల శాంపిల్స్ లాబ్‌కు పంపుతున్నామని రిపోర్టు వచ్చిన తర్వాత చేపల మరణానికి కారణం తెలుస్తుందన్నారు.

సంఘటన స్థలాన్ని పరిశీలించిన ఎంఎల్ఎ చినరాజప్ప
ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే పెద్దాపురం ఎంఎల్ఎ నిమ్మకాయల చినరాజప్ప సంఘటన జరిగిన రాగమ్మ చెరువు వద్దకు వెళ్లి పరిశీలన జరిపారు. ఈ సంఘటనపై చెరువు లీజ్ దారులతో ఆయన మాట్లాడారు. నష్టపోయిన మత్స్యకారులకు న్యాయం జరిగేలా కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు. ఆయనవెంట టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి రాజా సూరిబాబు రాజు, నూనె రామారావు, అరవింద కుమార్, కందుల విశ్వేశ్వరరావు,తూతిక రాజు ఉన్నారు.

సంఘటనా స్థలాన్ని పరిశీలించిన దొరబాబు
ఈ సంఘటన గురించి తెలిసిన వెంటనే రాష్ట్ర హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు,ఎ వైసిపి నాయకులు రాగమ్మ చెరువు వద్దకు వచ్చి చనిపోయిన చేపలను పరిశీలించారు. లీజుదారులకు న్యాయం చేస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో సొసైటీ చైర్మన్ నల్లల నాగేంద్రబాబు, ఎంపిపి పెంకే సత్యవతి, సర్పంచ్ చీకట్ల లక్ష్మి, పరిమి శ్రీను ఉన్నారు. పాల్గొన్నారు.


నరసింహమూర్తి కుటుంబాన్ని పరామర్శిస్తున్న ఎంపిపి సునీత

ఆలయ మాజీ చైర్మన్‌కు ఎంపిపి పరామర్శ

ప్రజాశక్తి - తాళ్ళరేవు
జార్జిపేట వేణుగోపాలస్వామి ఆలయ మాజీ చైర్మన్ కానూరి నరసింహమూర్తి కుటుంబాన్ని ఎంపిపి రాయుడు సునీత, వైసిపి తాళ్లరేవు మండల ప్రధాన కార్యదర్శి రాయుడు గంగాధర్ సోమవారం పరామ ర్శించారు. నరసింహ మూర్తి భార్య ఇటీవల అనారో గ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా నర సింహ మూర్తి కుటుంబానికి వారు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

రిక్షా కార్మిక సంఘం ఆధ్వర్యంలో మజ్జిగ చలివేంద్రం ప్రారంభం

ప్రజాశక్తి - పిఠాపురం
పట్టణ రిక్షా కార్మిక సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మజ్జిగ చలివేంద్రాన్ని మున్సిపల్ కార్యాలయం వద్ద మున్సిపల్ కమిషనర్ రామ్మోహన్‌రావు ప్రారంభించారు. అనంతరం రిక్షా కార్మికులందరూ మజ్జిగ పంపిణీ చేశారు. కార్యక్రమంలో సిఐటియు నాయకులు కరణం విశ్వ నాథం, రిక్షా కార్మిక సంఘం నాయకులు పెదపాటి సత్యనారాయణ, సోమ రాజు, సత్తిబాబు, అప్పారావు, ఏసుబాబు, నూకరాజు, రాజబాబు పాల్గొన్నారు.


మజ్జిగ పంపిణీచేస్తున్న మున్సిపల్ కమిషనర్ రామ్మోహనరావు


పోలీస్ స్టేషన్ స్థలాన్ని పరిశీలిస్తున్న డి.ఎస్.పి లతాకుమారి

విధి నిర్వహణలో అలసత్వం వద్దు

రాత్రి వేళలో గస్తీ ముమ్మరం చేయాలి : డిఎస్‌పి

ప్రజాశక్తి - గండేపల్లి
పోలీస్‌లు విధి నిర్వహణలో అలసత్వం వహించరాదని స్టేషన్‌కు వచ్చిన అర్జీదారులకు వెంటనే సమస్య పరిష్కారాన్ని కృషి చేయాలని డిఎస్‌పి లతా కుమారి ఆదేశించారు. గండేపల్లి పోలీస్ స్టేషన్‌లో సోమవారం ఆమె సామాజిక తనిఖీల్లో భాగంగా ఆమె రికార్డులు పరిశీలించారు. ఈ సందర్భంగా డిఎస్‌పి లతా కుమారి మాట్లాడుతూ రోడ్డు ప్రమాద నివారణకు డేంజర్ స్పాట్‌ను గుర్తించి తగు చర్యలు తీసుకోవాలన్నారు, రాత్రిపూట గస్తీ నిర్వహించి దొంగతనాలు జరగడానికి ఆస్కారం లేకుండా నైట్ బీట్లు వేసి తగు చర్యలు తీసుకోవాలన్నారు. అనంతరం నూతన పోలీస్ స్టేషన్ భవనానికి స్థలాన్ని పరిశీలించి, అతి త్వరలోనే నూతన భవన నిర్మాణానికి తమ వంతు కృషి చేస్తానని ఆమె తెలిపారు. రికార్డులు సక్రమంగా ఉన్నాయని సంతప్తి వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జగ్గంపేట సిఐ సూర్య అప్పారావు, గండేపల్లి ఎస్ఐ గణేష్ కుమార్, స్టేషన్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టెన్త్ విద్యార్థులకు అభినందనలు

ప్రజాశక్తి-యంంత్రాంగం


మామిడికుదురులో విద్యార్థినికి సత్కారం

టెన్త్ ఫలితాల్లో జిల్లాలో ప్రభుత్వ, ప్రయివేటు పాఠశాలల్లో ప్రతిభచూపిన విద్యార్థులకు అధికారులు, ప్రజా ప్రతినిధులు సోమవారం అభినందనలు తెలిపారు. **మామిడికుదురు** పది పరీక్ష లో విద్యార్థినులు పిచ్చిక వైష్ణవి, చింతా నాగ వసంత, చింతా సాయి లక్ష్మి దుర్గ లకు జగ్గన్నపేట దేవాంగ సంఘం ఆధ్వర్యంలో వారిని సత్కరించారు. కార్యక్రమంలో జగ్గన్నపేట దేవాంగ సంఘ అధ్యక్షులు జాన పాలక్షుడు, సంఘ కార్యవర్గం, సంఘ పెద్దలు కడి శ్రీను, చింతా చిన్న, కుర్మా రామ గణపతి, కందనల కోట నాగరాజు, జివి, బళ్ల సత్యనారాయణ, అంకం నాగ పల్లేశ్వరారావు, కారుపర్తి సముద్రుడు తదితరులు పాల్గొన్నారు. **మండపేట** తాపేశ్వరం పోలిశెట్టి సత్తిరాజు శ్రీమతి భూషణం జిల్లా పరిషత్ స్కూల్ లో 584 మార్కులు సాధించిన విద్యార్థి వినయ్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా అభినందించారు. **రామచంద్రపురం** వెగాయమ్మపేటలో మహాలక్ష్మమ్మ హైస్కూల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పదవతరగతి పరీక్షలలో ప్రతిభ చూపిన విద్యార్థులన విద్యార్థులను ఎంపిపి అంబటి భవాని అభినందించారు. అభినందించారు. మోర్త స్వాతిముత్యం, కుడిపుడి శంకర నారాయణ, పెమ్మాడ దీన లకు ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్ఎం వడ్లమాని సోమ సుందరం, గ్రామ సర్పంచ్ అంబటి తుకారాం, విద్యా కమిటీ చైర్మన్ కుడిపుడి రమణ, ఇతర ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

ఇట్టుక బట్టీ యజమానులను ఆదుకోవాలని వినతి

ప్రజాశక్తి - ఆలమూరు
ఇటుక బట్టీ పరిశ్రమ సంక్షోభంలో ఉందని ఆదుకోవాలని కొత్తపేట ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి బట్టీ యజమానుల సంఘ ఆధ్వర్యంలో సోమవారం వినతి పత్రాన్ని అందజేశారు. ముందుగా వారు మండల కేంద్రంలో సమావేశమై సమస్యలపై చర్చించారు. వారు మాట్లాడుతూ ముడి సరుకుల రేటు విపరీతంగా పెరగడం, కూలీలకు రూ.లక్షలు అడ్వాన్సులు తీసుకుని వారు వలసలు వెళ్ళి పోయారని బట్టి యజమానులు వాపోయారు. ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లాలో ఒక వెయ్యి బట్టీలు వరకు ఉన్నాయన్నారు. ఎక్కడికక్కడ ఇటుక బట్టీల నిర్వహణతో ఇప్పుడు డిమాండ్ తగ్గిందన్నారు. దీనికి తోడు ముడి సరుకుల రేట్లు, ఇసుక రేట్లు విపరీతంగా పెరిగిపోయాయి. ఈ కారణంగా పరిశ్రమ మూతపడే పరిస్థితికి వచ్చింద న్నారు. సమస్యలపై స్పందించిన ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి ఇటుక బట్టీల యజమానుల సమస్యలను సిఎం జగన్ దష్టికి తీసుకెళ్ళి న్యాయం జరిగేలా చూస్తానని హామీ ఇచ్చారని వారు తెలిపారు బట్టి యజమానులు పాల్గొన్నారు.

కూలి రేట్లు పెంచాలని డిమాండ్

ప్రజాశక్తి - ఆలమూరు
మండల పరిధిలో ఉన్న రైస్ మిల్లులలో పనిచేస్తున్న జట్టు కార్మికులకు కూలి రేట్లు పెంచాలని ఐఎఫ్‌టియు ఆధ్వర్యంలో రైస్ మిల్ జట్టు కార్మిక సంఘం డిమాండ్ చేసింది. సోమవారం మండల కేంద్రమైన ఆలమూరులో యూనియన్ బ్యాంక్ వద్ద నుంచి స్థానిక తహశీల్దార్ కార్యాలయం వరకు భారీ ర్యాలీగా తరలివెల్లి ధర్నా నిర్వహించారు. పెరిగిన ధరలకు అనుగుణంగా రేట్లు పెంచాలని కోరుతూ తహసీల్దార్ ఐపీ.శెట్టికి వినతి పత్రం అందించారు. రైస్ మిల్ జట్టు కార్మిక సంఘం ప్రధాన కార్యదర్శి చీకట్ల వెంకటేశ్వరరావు , రైస్ మిల్ జట్టు నాయకులు కొమ్మిశెట్టి లోవరాజు, ముసల బుల్లిరాజు, బొడ్డు శ్రీను, అంబటి రాజు, పర్వతనేని రాంబాబు, నీల రాంబాబు, బొంతు గణేష్, తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

ప్రజాశక్తి - అమలాపురం
అకాల వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని డాక్టర్ బిఆర్.అంబేద్కర్ హిమాన్షు శుక్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక కలెక్టరేట్ నుంచి మండల అధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ మండలాలు వారీగా వరి విస్తీర్ణం దెబ్బతిన్న ధాన్యం రాశులు మొలకలు వచ్చిన ధాన్యం, రైస్ మిల్లులకు ధాన్యం తరలింపు అంశాలపై పర్యవేక్షించి రైతుకు అండగా నిలవాలన్నారు.

తడిసిన ధాన్యం పరిశీలన

ప్రజాశక్తి-యంంత్రాంగం
అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యాన్ని సోమవారం అధికారులు, నాయకులు పరిశీంచారు. **కపిలేశ్వరపురం** అకాల వర్షాల వల్ల తడిసిన ధాన్యం, మొలకలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే ఆర్‌బికెల ద్వారా రైస్ మిల్లులకు తరలించాలని రామచంద్రపురం ఆర్‌డిఒ సింధు అధికారులను ఆదేశించారు. సోమవారం మండలంలోని వెదురుమూడి, వల్లూరు, గ్రామాల్లో ఆమె పర్యటించి వర్షాలకు పాడైన వరి చేలను, తడిచిన, మొలకెత్తిన, ధాన్యాన్ని పరిశీలించారు. **ఆత్రేయపురం** ధాన్యాన్ని యుద్ధ ప్రాతిపదికన తక్షణమే మిల్లులకు తరలించాలని కొత్తపేట వ్యవసాయ శాఖ ఎడిఎ ఎం.రామారావు సిబ్బందిని ఆదేశించారు. సోమవారం గ్రామాల్లో ధాన్యంకొనుగోలు ప్రక్రియను పరిశీలించారు. **కాట్రేనికోన** తుఫాన్ ప్రభావం ఉన్న దృష్ట్యా రైతులు నాలుగు రోజులు పాటు కోతలు వాయిదా వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కె.ప్రవీణ్‌తో కూడిన బృందం రైతులకు విజ్ఞప్తి చేశారు. కాట్రేనికోన, కందికుప్ప, పల్లంకురు, కుం డలేశ్వరం గ్రామాల్లో రైతులతో మాట్లాడారు.

పంట భూమి రిజిస్ట్రేషన్‌పై ఫిర్యాదు

ప్రజాశక్తి - ఆలమూరు
తనకు చెందిన భూమి వేరే వ్యక్తి రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని సోమవారం స్పందనలో అధికారులకు ఫిర్యాదు చేశాడు. వివరాల ప్రకారం.. మూలస్థాన అగ్రహారానికి చెందిన రైతు తోరాటి నాగేశ్వరరావుకు 24/4 సర్వే నెంబర్ గల పంట భూమి ఉందన్నారు. సొంత గ్రామాన్ని వదిలి తెలంగాణ బోధన్ లో కుటుంబ పోషణ నిమిత్తం వెళ్లామన్నారు. కానీ తన తాతల కాలం నుంచి కాపాడుకుంటూ వచ్చిన ఈ పంట భూమిని స్థానిక వ్యక్తి ఆలమూరు రిజిస్టర్ కార్యాలయం నందు 2023 ఫిబ్రవరి 25న రిజిస్ట్రేషన్ చేసుకున్నారన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి దస్తావేజులను రద్దు చేయవలసిందిగా కోరానన్నాడు.

ప్రజా సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

ప్రజాశక్తి -మామిడికుదురు
ప్రజాసంక్షేమమే వైసిపి ప్రభుత్వధ్యేయమని పి.గన్నవరం ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు అన్నారు. బి.దొడ్డవరంలో సోమవారం నిర్వహించిన గడప..గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలను కలుసుకుని పథకాలు వివరించి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి ప్రభుత్వం లో సంక్షేమ పథకాలతో ప్రతి ఒక్కరికి ప్రయోజనం చేకూరిందన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ శివ రామ సుబ్రహ్మణ్యం, తులా గోపాలకృష్ణ, జక్కంపూడి వాసు నాయకులు పాల్గొన్నారు.

కత్తితో భయపెట్టి నగదు చోరీ

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్
కత్తితో బెదిరించి రూ.2వేలు చోరీ చేసిన ఘటన ఆదివారం చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. అట్టల ఫ్యాక్టరీలో పనిచేస్తున్న తన తల్లి జీతంను వెళ్లి తీసుకోమని చెప్పడంతో తన ఇద్దరి కొడుకులు కలిసి జీతంను తీసుకుని ఇంటికి వస్తున్నారు. మార్గం మధ్యలో క్వారీ కెనాల్ రోడ్డు వద్ద కత్తితో బెదిరించి జీతం డబ్బులను లాక్కుని ఎవరికైనా చెప్తే చంపేస్తామని బెదిరించడంతో పిల్లలు ఇద్దరు ఏడ్చుకుంటూ ఇంటికి వెళ్లి తన తండ్రితో చెప్పారు. తండ్రి పోసుపో రాజేష్ ధవళేశ్వరం లోని స్థానిక పోలీస్ స్టేషన్ నందు ఫిర్యాదు చేయడంతో ధవలేశ్వరం ఎస్సై వి .క్రాంతి కుమార్ కేసు నమోదు చేశారు.